జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో గురువారంజిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ అధికారులు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా గత నెలలో నమోదైన వివిధ నేరల కేసులపై దర్యాప్తు పురోగతి, పెండింగ్ వారెంట్లు, తరచూ నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లపై పర్యవేక్షణ, ఎన్డిపిఎస్ కేసుల అనుసరణ, సైబర్ నేరాలు, ఎస్సీ ,ఎస్టీ , ఫోక్సో304(బి) కేసులు, సోషల్ మీడియా కేసులు, ట్రాఫిక్ అమలు చర్యలు తదితర అంశాలపై విపులంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసు నమోదు అయినప్పటి నుండి చార్జ్‌షీట్ దాఖలు చేసే దశ వరకు, దర్యాప్తు అధికారులు సాక్షులు, ప్రత్యక్ష సాక్షులు, డాక్యుమెంటరీ ఆధారాలు, సాంకేతిక ఆధారాలను సమగ్రంగా సేకరించి దర్యాప్తును పటిష్టంగా నిర్వహించాలని, అలాగే పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో సమన్వయం కొనసాగిస్తూ కేసులలో శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. పెండింగ్ ఎన్ డి పి ఎస్ కేసులు విషయంలో దర్యాప్తు వేగవంతం చేయాలని, అరెస్ట్ అయిన నిందితులతో ఛార్జ్ షీట్ వేయ్యాలన్నారు. అదే కేసులో తప్పించి తిరుగుతున్న నిందితులు అరెస్ట్ అయిన వెంటనే స్ప్లిట్ చార్జ్ షీట్ వేయాలన్నారు. ప్రొసీజర్ ప్రకారం కోర్టు లలో శిక్షలు పడేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.యుఐ కేసుల వేగవంతమైన ప్రాసెస్, పేడ్లర్లు,కన్స్యూమర్లపై కఠిన చర్యలు, ఆస్తి గుర్తింపు ఆర్థిక దర్యాప్తు వంటి అంశాల్లో నిర్లక్ష్యం జరగకూడదని ఆదేశించారు. ఇదిలా ఉండగా ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులు అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాస రావు, ఇన్స్పెక్టర్లు: బెండి వెంకటరావు, ఆర్.మల్లికార్జున రావు, ఎల్.రేవతమ్మ, పి.అప్పల రాజు, టి.విజయ, ఎల్.మన్మధరావు, ఎస్సైలు సిబ్బంది మొత్తం 44 మందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఉమెన్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ రాఘవరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యరావు, లక్ష్మీ, గఫూర్, రామకృష్ణారావు, మన్మధరావు ఇతర జిల్లా అధికారులు

పెట్టుగోళ్లపల్లి తాగునీటి ట్యాంక్ లీకేజ్ పై సిఈ విచారణ

ఆర్ డబ్ల్యు ఎస్ డిఈ,ఎఈలను సస్పెండ్ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-యస్. రాయవరం : మండలంలో పెట్టుగోళ్లపల్లి గ్రామంలోని త్రాగునీటి ట్యాంకు సంఘటన రాష్ట్ర గ్రామీణ నీటి సరఫరా విభాగం చీఫ్ ఇంజనీర్ ఇషాన్ బాషా విచారణ చేపట్టారు .బుధవారం గ్రామంలోని త్రాగునీటి ట్యాంకు ప్రారంభానికి వచ్చిన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత నీరు లీకేజీ ను గమనించి ప్రారంభాన్ని నిలిపివేసి తిరిగి వెళ్ళిపోయిన సంఘటన తెలిసిందే. అదే సమయంలో సంబంధించిన నిర్మాణ కాంట్రాక్టర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్ర స్థాయి ఇంజనీరింగ్ అధికారులు విచారణ ప్రారంభించడంతో గ్రామంలోని త్రాగునీటి ట్యాంకును సీఈ పరిశీలించి రైతు సేవ కేంద్రం వద్ద విచారణ చేపట్టారు .జల్ జీవన్ మిషన్ పథకంలో చేపట్టిన పనుల గురించి అడిగి తెలుసుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. కొలతల ,తనిఖీల పుస్తకాలను పరిశీలించారు .జరిగిన పనులపై పూర్తి స్థాయి విచారణ చేస్తున్నామని తదుపరి నివేదికను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. స్థానికంగా ఉన్న పెద్దలనుంచి కూడా పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డ బ్ల్యూఎస్ ఎస్ఈ రామస్వామి, ఈఈ అనిల్ కుమార్ ,క్వాలిటీ కంట్రోల్ విజయనగరం డి ఈ ప్రభాత్ ,ఏఈ రమ్య అనూష ,కార్తీక్ ,స్థానిక ఎఈలు మనోజ్ కళ్యాణ్ , శ్రీనివాస్, టిడిపి సీనియర్ నాయకులు అల్లు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెట్టుగోళ్లపల్లి గ్రామంలోని త్రాగునీటి ట్యాంకు నాణ్యత లోపం పనులు నీరు లీకేజీ సంఘటన పై సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ను కోరారు .దీంతో కలెక్టర్ ప్రాథమికంగా విచారణ చేసి నక్కపల్లి సబ్ డివిజన్ ఆర్ డబ్ల్యు ఎస్ డిఈ వై .ఆనంద్ ,ఎస్. రాయవరం ఏఈ మనోజ్ కళ్యాణ్ ల ను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణకు సంబంధించిన ఉన్నతాధికారులకు నోట్ పంపడం జరిగింది.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి : ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర-కె.కోటపాడు: వచ్చే రెండు మూడు నెలల్లో జరగనున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం కార్యకర్తలు సత్తా చూపించాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. గురువారం ఈ మండలం మేడిచర్ల లో మాడుగల చీడికాడ కే కోటపాడు మండలాలకు చెందిన మండల స్థాయి కమిటీలు అనుబంధ గ్రామ కమిటీల సభ్యులచే ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో దౌర్జన్యం చేసి అనేక చోట్ల ఏకగ్రీవం చేసుకుందని విమర్శించారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం ఉందని సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి పదవులు అన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవాలన్నారు. ఏ గ్రామంలోనైనా ఇల్లు లేకుండా ఎవరు ఉండకూడదు అన్నారు. ఏ గ్రామంలో ఎన్ని ఇల్లు కావాలో ముందుగా కార్యకర్తలు సర్వే నిర్వహించి తెలియజేయాలని , ఎన్ని ఇల్లు కావాలన్నా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గ్రామాలకు కావలసిన మౌలిక వసతులపై పార్టీ కార్యకర్తలు నివేదికల సిద్ధం చేయాలన్నారు. అనంతరం మండల కమిటీలు అనుబంధ కమిటీ సభ్యులను పరిచయం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఏసుదాసు , కొప్పులు వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేష్ పూడి నారాయణమూర్తి దాడి ఎరుకునాయుడు డోకల నరసింహమూర్తి బీశెట్టి విజయలక్ష్మి జురెడ్డి చిన్నమ్మలు మూడు మండలాల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు తరలివచ్చారు.

రామునాయుడు మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-పాయకరావుపేట: మాకిరెడ్డి రామునాయుడు మరణం వ్యవసాయ కార్మిక సంఘానికి, సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ పార్టీ పాయకరావుపేట మండల కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెలుగుల అర్జునరావు అన్నారు. రామునాయుడు అకాల మరణం తనను ఎంతో కలచి వేసిందని విచారం వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికుల కోసం, గిరిజనుల కోసం, దళితుల సమస్యలపై అహర్నిశలు కష్టపడి పనిచేసిన వ్యక్తి రామునాయుడు అన్నారు. భూపోరాటాలు నిర్వహించి భూములు పేదలకు పంచారని తెలిపారు. మృదుస్వభావి, పార్టీ లో అందర్నీ కలుపుకొని పోయే వ్యక్తి అన్నారు. ఆయన మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి అర్జునరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కామ్రేడ్. రామునాయుడు కు సీపీఎం ఘన నివాళ్లు

విశాలాంధ్ర-గొలుగొండ : గొలుగొండ మండలం, చోద్యం లో సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఎం రామునాయుడు అంతిమ యాత్రలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, సీనియర్ నాయుకులు షాపిరెడ్డి నారాయణమూర్తి, గౌరి, ఈరెల్లి చిరంజీవి, వి కన్నబాబు లు పాల్గొని నివ్వాళ్ళు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ కామ్రేడ్ రామునాయుడు మృతికి శ్రద్ధాంజలి కట్టించి, కుటుంబం సభ్యులు కు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామునాయుడు మృతి కుటుంబంకు, సిపిఐ, వామపక్ష ఉద్యమానికి తీరని లోటు. రైతులు, కార్మికులు, పేదల పక్షాన అనేక ఉద్యమాలు నడిపారు, వామపక్ష ఐక్య ఉద్యమాలకు ఎంతో కృషి చేశారు అన్నారు.

రేజ్లింగ్ పోటిల్లో జాతీయ స్థాయికి ఎంపికైన గుండుపాల విద్యార్థిని కుండల దీక్షన

విశాలాంధ్ర-గొలుగొండ : విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గొలుగొండ మండలం గుండుపాల ఉన్నత పాఠశాల విద్యార్థిని కుండల దీక్షన క్రీడాభిమానులను ఆకట్టుకుంది. జనవరి 10 నుంచి ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలలో పాల్గొననుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ు "ఎంపిక చేసుకున్న ఏ రంగంలోనైనా నిజాయితీగా కృషి చేస్తే గుర్తింపు, గౌరవం, ఉన్నతమైన భవిష్యత్తు మీ వసమవుతాయి" అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు దీక్షనను అభినందిస్తూ, జాతీయస్థాయిలో కూడా విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చంటి బిడ్డతో సహా వివాహిత అనుమానాస్పద మృతి...

- డిఎస్పి ఆధ్వర్యంలో హత్య కోణంలో కూడా పరిశీలిస్తున్న పోలీసులు...
- పోలీసుల అదుపులో మృతురాలి భర్త ...

విశాలాంధ్ర-చోడవరం : అనకాపల్లి జిల్లా చోడవరంలో ఆరు నెలల బిడ్డను చంపి, ఓ తల్లి బలవన్మరణానికి పాల్పడిన విషాద సంఘటన పట్టణం లో తీవ్ర సంచలనం సృష్టించింది. అయితే ఆమె ఆత్మహత్య చేసుకుందా లేదా ఎవరైనా హత్య చేసి ఉంటారా అనే కోణంలో అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి ఆధ్వర్యంలో గురువారం పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. బుధవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. చోడవరం పట్టణ శివారు ద్వారకానగర్ సమీపంలో కనకమ హాలక్ష్మినగర్ లోని తమ నివాస గృహంలో పోరెడ్డి వీణ (30), ఆమె 6 నెలల బాబు బుధవారం సాయంత్రం విగత జీవులై కనిపించారు. వీణ మెడకు చీర ఉరి వేసుకున్నట్టుగా ఉండగా.. ఆమె పక్కనే కన్నకొడుకు మృతదేహం ఉంది. మృతురాలు వీణ భర్త ఉమామహేశ్వరరావు బుచ్చెయ్యపేట మండలం కేపీ అగ్రహారం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. పార్వతీపురం జిల్లా కొమరాడ మండలం గుమ్మడ గ్రామానికి చెందిన వీణ, అదే జిల్లా జియ్యమ్మ వలస మండలం కొడుతండ గ్రామానికి చెందిన ఉమా మహేశ్వరరావు లు ప్రేమించుకొని, పెద్దల సమక్షంలో గత ఏడాది జనవరి నెలలో వివాహం చేసుకున్నారు. వీరికి ఆరు నెలల బాబు వియాన్స్ వున్నాడు.

మృతురాలు వీణ, బాబు వియాన్స్ మృతి చెందారు. చోడవరం కనకమహాలక్ష్మినగర్ లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. పోలీసులకు భర్త చెప్పిన వివరాల ప్రకారం.. రోజులాగే ఉమామహేశ్వరరావు బుధవారం ఉదయం పాఠశాలకు వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో భార్య వీణకు ఫోన్ చేస్తున్నప్పటికీ ఎంతకీ ఫోన్ లిఫ్ట్ చేయలేదని, పాఠశాల ముగిశాక ఇంటికి వచ్చాడు. ఇంటి తలుపులు వేసి ఉండటంతో చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులు పగలగొట్టి చూసేసరికి గదిలో ఫ్యాన్కు చీరతో ఉరి వేసుకొని వీణ మృతి చెంది ఉండగా.. మంచం పక్కనే బాబు విగత జీవిగా పడి ఉన్నాడు. బాబును తలగడతో నొక్కి చంపేసి తర్వాత ఆమె ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి నట్టు సంఘటన స్థలంలో లభించిన వివరాలను బట్టి పోలీసులు భావిస్తున్నారు. భార్యభర్తల మధ్య కలహాల కారణంగానే వీణ ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తు న్నామని, అనకాపల్లి డిఎస్పి శ్రావణి, సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు చెప్పారు. భర్త పాత్రపై కూడా అనుమానాలు ఉన్నాయని, ఆ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. మృతురాలి తల్లిదండ్రులు వచ్చాక మిగిలిన వివరాలు సేకరించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. మృతురాలి తండ్రి గుంప స్వామి ఫిర్యాదు మేరకు భర్త ఉమామహేశ్వర రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

గంజాయి అమ్ముతున్న ఐదుగురు అరెస్ట్

టూ టౌన్ సిఐ టి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక వ్యాస నారాయణ మెట్ట వద్ద గంజాయి అమ్ముతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు విజయనగరం టూ టౌన్ సిఐటి శ్రీనివాసరావు తెలిపారు.గురువారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిబ్బందికి వచ్చినసమాచారం మేరకు వ్యాస నారాయణ మెట్ట వద్ద వైయస్సార్ నగర్ చెందిన ఎం మురళీకృష్ణ, కొత్తపేట యాదవ వీధికి చెందిన నెక్కెళ్ళ పవన్ కుమార్ , రణస్థలం చెందిన గణేశ్వరం సంజయ్ కుమార్, యాగంటి గణేష్, బాబా మెట్ట పివిజీ నగర్ చెందిన పడగల రాకేష్ లు గంజాయి అమ్ముతుండగా పట్టుకుని అరెస్ట్ చేశామన్నారు. వారి వద్దనున్న ఏడున్నర కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశామన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్సై కనకరాజు సిబ్బంది సత్యనారాయణ పాల్గొన్నారు

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు హర్షిత, ప్రవల్లిక

ఎంపిక ు విజయనగరం టీమ్స్ మెరిశాయి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ఈస్ట్ గోదావరి జిల్లా రాజమండ్రిలోని జిఎస్-ఎల్ మెడికల్ కాలేజీలో నిర్వహించిన 12వ ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్-2025లో విజయనగరం జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు మెరుగైన ప్రతిభ కనబరిచారు.ఈ పోటీల్లో ఉమ్మడి విజయనగరం జిల్లా తరపున హర్షిత శర్మ, ప్రవల్లికలు ప్రతిభ కనబర్చి తలా ఒక కాంస్య పతకం సాధించారు. వీరు రాబోయే నవంబర్ 15 నుండి ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి సీనియర్ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా టీమ్ విభాగంలో విజయనగరం జిల్లా ఇప్పీ ఉమెన్ టీమ్ రజత పతకం సాధించగా, ఇప్పీ మెన్, సైబర్ మెన్, సేబర్ ఉమెన్ టీమ్స్ తలా కాంస్య పతకాలు గెలుచుకున్నాయి.ఈ సందర్భంగా విజయనగరం జిల్లా డి.ఎస్.డి.ఓ. ఫెన్సింగ్ సంఘ సభ్యులు దాలి రాజు, ఎస్. సతీష్ కుమార్, కె. రాంబాబు విజేతలను అభినందించారు.

ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ రాఘవులు విచారణ

విశాలాంధ్ర-రాజాం: రాజాంలో విద్యార్థి బండి ప్రేమ్ కుమార్పై బుధవారం కొంతమంది యువకులు మూకుమ్మడిగా దాడి చేసిన ఘటనకు సంబంధించి నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై అధికారులు దృష్టి సారించారు.ఈ ఘటనపై చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు గురువారం రాజాంలో విచారణ చేపట్టారు. ఆయనతో పాటు టౌన్ సీఐ అశోక్ కుమార్ కూడా పాల్గొన్నారు. డీఎస్పీ రాఘవులు బాధితుడు చికిత్స పొందుతున్న రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి వద్ద వెళ్లి వివరాలు తెలుసుకుని ఘటన జరిగిన తీరును విచారించారు.

ఇకపై ప్రజలనుంచే మీ పనితీరు వాకాబు చేస్తా

సచివాలయ సిబ్బందికి ప్రత్యేకాధికారి హెచ్చరిక



విశాలాంధ్ర-జామి: ప్రభుత్వం ప్రజల వద్దకు వెళ్ళి వారి సమస్యలను తెలుసుకోవాలని చెబుతోంది. మీరు స్వయంగా ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకోండి. వచ్చేసారి సచివాలయాల పరిశీలన ప్రజల మద్యే చేస్తాను. మీపనితీరు తెలుసుకుంటాను. అని మండల ప్రత్యేకా ధికారి కుమారస్వామి పలు సచివాలయాల సిబ్బందిని హెచ్చరించారు. గురువారం మండలంలోని జెడి.వలస,ఆర్‌బి.పురం, కలగాడ, అలమండ, లొట్లపల్లి సచివాలయాలను కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించారు. సచివాలయాలలో సిబ్బంది జాబ్‌చార్ట్ ప్రకారం రికార్డులను పరిశీలించి, ప్రత్యేక యాప్ ద్వారా వేసిన అటెండెన్స్ తనిఖీ చేసారు. ఈసందర్బంగా సచివాలయాల సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ప్రజల్లోకి వెళ్ళి సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ సిబ్బంది రైతులకు పలు సమస్యలపై అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది సకాలంలో విదులకు హాజరుకాకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈతనిఖీలలో ఎంపిడివో ఎన్.అప్పలనాయుడు, డిప్యూటీ ఎంపిడివో ఉమా, కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో ఏపీ మాదిగ వేల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్పర్సన్ పర్యటన

అధికారులతో సమీక్షా సమావేశం



విశాలాంధ్ర-విజయనగరం: ఆంధ్రప్రదేశ్ మాదిగ వేల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్ (తాడేపల్లి) చైర్ పర్సన్, మాజీ శాసన సభ్యురాలు డా.ఉండవల్లి శ్రీదేవి ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా విజయనగరం జిల్లాలో శుక్రవారం పర్యటించనున్నారని జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంస్థ కార్యనిర్వాహక సంచాలకులు డి.వెంకటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11.00 గంటలకు జిల్లా ఎస్సీ కార్పోరేషన్, డా.మర్రిచెన్నారెడ్డి భవనం, కంటోన్మెంట్, విజయనగరం నందు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారన్నారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. చైర్ పర్సన్ పర్యటనలో అభిమానులు, ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్‌లు అందరు ఆహ్వానితులేనని, పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమంలు విజయవంతం చేయాలని కోరారు.

హలో దళిత్ - చలో ఢిల్లీ ...

17న దళితుల ఆత్మ గౌరవ నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర-తెర్లాం: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ మీద జరిగిన దాడి కి ఖండిస్తూ, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో నవంబర్ 17న ఢిల్లీ లో దళితుల ఆత్మ గౌరవ నిరసన ప్రదర్శన జరగబోతుంది అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి విజయనగరం జిల్లా అధ్యక్షులు కిల్లాడ సురేంద్ర బాబు ప్రకటన విడుదల చేశారు. జిల్లా నుండి ఎం ఆర్ పి ఎస్ ,ఎం ఈ ఎఫ్ ,ఎం ఎస్ ఎఫ్ శ్రేణులు చలో ఢిల్లీ విజయవంతానికి కృషి చెయ్యాలని కోరారు.

మీపై పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



విశాలాంధ్ర-లక్కవరపుకోట: తెలుగుదేశం పార్టీ మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. తెలుగుదేశం పార్టీకి కట్ట కాలంలో అండగా నిలిచిన నాయకుడు కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటామని, కార్యకర్తల కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమని కోళ్ల కుటుంబం 43 ఏళ్లగా తెలుగుదేశం పార్టీని కార్యకర్తలను మాత్రమే నమ్ముకుందని ఎమ్మెల్యే అన్నారు. గురువారం మండల కేంద్రంలోని టీడీపీ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ అధ్యక్షతన మండల, క్లస్టర్, గ్రామ, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల్లో ఉందామని ఎమ్మెల్యే అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో నూటికి నూరు శాతం గెలిచే విధంగా నాయకులు కార్యకర్తలు ఇప్పటినుంచే కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, కొత్తవలస ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్లా రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు, డోకుల అచ్చు నాయుడు, గొంప వెంకటరావు, కోళ్ల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శులు కే రమణమూర్తి, కనకాల శివ, గండి శ్రీరామ్మూర్తి, కే జగదీష్, మాజీ ఎంపీపీలు దాసరి లక్ష్మి, రెడ్డి వెంకన్న, కొల్లి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సత్య కళాశాల విద్యార్థి కి బాక్సింగ్ లో రజిత పతకం



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఇటీవల ఆంధ్ర యూనివర్సిటీ లో జరిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజియేట్ బాక్సింగ్ పోటీల లో సత్య డిగ్రీ, పీజీ కళాశాల డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థి చైతన్య ద్వితీయ స్థానాన్ని పొంది రజిత పతకం సాధించాడు. విద్యార్థుల కృషి, కోచ్‌ల మార్గదర్శకం, కళాశాల నిర్వహణ సహకారం ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయి అని కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు అన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి జాతీయ స్థాయి పోటీల్లో మరింత విజయాలు సాధించాలని ఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి సూరప నాయుడు అధ్యాపకులు విద్యార్థులు ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు

ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు టిడిపి బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే బేబి నాయన



విశాలాంధ్ర-బొబ్బిలి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశానుసారం నియోజకవర్గంనకు సంబంధించి కొత్తగా నియమితులైన తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులతో బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే. ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ బుడా చైర్మన్ తెంటు.లక్ష్మంనాయుడు లు ఆధ్వర్యంలో పలువురు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా ఎమ్మెల్యే బేబి నాయన క్యాంపు కార్యాలయం కోటలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నియోజక వర్గంలో గల నూతనంగా నియమిం పబడిన క్లస్టర్, యూనిట్,బూత్,మండల పార్టీ అధ్యక్షులు,గ్రామ కమిటీలసభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ పట్టణ మండలాల అధ్యక్షులు,నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మండల, గ్రామ, క్లస్టర్, యూనిట్,బూత్ ఇంచార్జు పాల్గొన్నారు.

పట్టణ టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శిగా 12వ వార్డు పిరిడి ఈశ్వరరావు ఎన్నిక

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా పట్టణం గొల్లపల్లి 12వ వార్డుకు చెందిన సీనియర్ టిడిపి నాయకులు పిరిడి ఈశ్వరరావును ఎమ్మెల్యే బేబి నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు లు గురువారం రాజా ప్యాలస్లో నిర్వహించిన టిడిపి సభ్యులు ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ప్రకటించారు. పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే బేబి నాయన,బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

CHRIST COLLEGE OF EDUCATION
George town, Kottavalasa, Vizianagaram-535183

B.ED MANAGEMENT QUOTA AND SPOT ADMISSIONS NOTIFICATION

In terms of relevant Govt orders here with we are inviting applications for admissions in to two years B.Ed course for the academic year 2025-26 under 25% Management Quota and Spot admissions. Schedule as follows date of receiving applications from 13/11/2025 to 15/11/25.
Interested and eligible candidates may apply either in person or by post on or before 15/11/25 5 PM.

Contact: 9989030927 **SD/ PRINCIPAL**

JESUS THE SAVIOUR OF NATIONS (JETSON) COLLEGE OF EDUCTION
Christ center,Gangubudi, L.Kota, Vizianagaram-535183

B.ED MANAGEMENT QUOTA AND SPOT ADMISSIONS NOTIFICATION

In terms of relevant Govt orders here with we are inviting applications for admissions in to two years B.Ed course for the academic year 2025-26 under 25% Management Quota and Spot admissions. Schedule as follows date of receiving applications from 13/11/2025 to 15/11/25.
Interested and eligible candidates may apply either in person or by post on or before **15/11/25 5** PM.

Contact: 9182006861 **SD/ PRINCIPAL**

JESUS DOGGA COLLEGE OF EDUCTION
Church Road, Kottavalasa, Vizianagaram-535183

B.ED MANAGEMENT QUOTA AND SPOT ADMISSIONS NOTIFICATION

In terms of relevant Govt orders here with we are inviting applications for admissions in to two years B.Ed course for the academic year 2025-26 under 25% Management Quota and Spot admissions. Schedule as follows date of receiving applications from 13/11/2025 to 15/11/25.
Interested and eligible candidates may apply either in person or by post on or before **15/11/25 5** PM.

Contact: 9440252360 **SD/ PRINCIPAL**

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: నేటి నుంచి ఈనెల 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని శాఖ గ్రంథలయ అధికారి బీ మేరీ నిర్మల తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ వారోత్సవాలను 14న వారోత్సవాలు ప్రారంభ వేడుకలు ,బాలల దినోత్సవం 15న వివిధ వర్గాల పుస్తకముల ప్రదర్శన ఏర్పాటు, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు నీ స్మరించుట ,17న కవి సమ్మేళనాలు, సెమినార్లు నిర్వహించుట, 18 న పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు కు చిత్రలేఖనం వ్యాసరచన, క్విజ్ పోటీలు, క్రీడా పోటీలు, 19న మహిళా దినోత్సవం వివిధ పోటీ కార్యక్రమాలు, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు ఉంటాయని ఆమె తెలిపారు.

టిడిపి నాయకత్వం ప్రమాణస్వీకారం

-పార్టీ బలోపేతం దిశగా దృఢ సంకల్పం

-వేపాడ మండల అధ్యక్ష కార్యదర్శులుగా గోంప వెంకటరావు, కొట్యాడ రమణమూర్తి బాధ్యతల స్వీకారం

-హర్షం వ్యక్తం చేసిన మండల టిడిపి శ్రేణులు

విశాలాంధ్ర - వేపాడ : వేపాడ మండలంలో తెలుగుదేశం పార్టీకి నూతన ఉత్సాహం నింపే ఘట్టం గురువారం చోటుచేసుకుంది. మండల టిడిపి అధ్యక్షుడిగా గోంప వెంకటరావు, ప్రధాన కార్యదర్శిగా కొట్యాడ రమణమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. శృంగవరపకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ అధ్యక్షతన లక్కవరపకోటలోని టిడిపి కార్యాలయంలో జరిగిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో వేపాడ మండలానికి చెందిన సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సహా అనేకమంది కార్యకర్తలు ఘనంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా తమ ఎంపికకు దోహదపడిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గత రెండు పర్యాయాలుగా మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులుగా తాము కష్టపడి పార్టీ అభివృద్ధికి గెలిపుకి కృషి చేశామన్నారు. పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తామని వారు హామీ ఇచ్చారు. పార్టీపై విశ్వాసం ఉంచిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పనులు ఆపండి ఫీల్డ్ అసిస్టెంట్లు

విశాలాంధ్ర -మెరకముడిదాం: మండలంలో వాస్తవ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని ఐదు వారాలు పని వెసులుబాటు కోరుతూ మండల ఫీల్డ్ అసిస్టెంట్లు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లు గురు వారం ఎంపీడీవో జి. భాస్కరరావుకు మెమొరాండం అందజేశారు. ప్రస్తుతం మండలంలో వ్యవసాయ పనులు ముమ్మరింగా సాగుతూ ఉండటంతో ఉపాధి హామీ పథకంలో వేతనదారులు పాల్గొనడం కష్టంగా మారిందని ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు. అధిక వర్షాల వలన భూముల్లో నీరు నిలవ ఉండటంతో ఉపాధి పనులు చేపట్టడానికి అనుకూల పరిస్థితులు లేవని పేర్కొన్నారు. రైతుల ఫారం ఫాండ్స్, కంపోస్ట్ పిట్స్ తవ్వినందుకు ఆసక్తి చూపడం లేదని భూములకు అధిక ధరలు పెరగడంతో ఈ పనులు ముందుకు సాగటం లేదని వివరించారు.

శివాలయం లో ఎలక్ట్రికల్ వర్క్స్ రీమోడలింగ్ పనులు

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో అరసబలగ గ్రామం లో గ్రామ సర్పంచ్ కొరగంజి సాయిరాం ఆద్వర్యం లో శివాలయం లో ఎలక్ట్రికల్ వర్క్స్ రీమోడలింగ్ పనులు నిర్వహించబడినవి. దేవాలయ ప్రాంగణం అందంగా అలంకరించబడగా భక్తులు ఈ పనులను ప్రశంసించారు. సర్పంచ్ గ్రామ అభివృద్ధి దిశగా ఇటువంటి మరిన్ని సేవ కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు పరిశీలన

ఎంపీడీవో జి. భాస్కరరావు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో ఉత్తరావల్లి పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గురువారం ఎంపీడీవో జీ. భాస్కరరావు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పనులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. హార్టికల్చర్, ఫారం పాండ్లు, భూమి అభివృద్ధి పనులు, కంపోస్టు పిట్స్ (వ్యవసాయ వ్యర్థాల గుంతలు),సోక్ పిట్స్(మురుగు నీటి గుంతలు)మొదలైన పనులను గుర్తించి పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది. ప్రసార మాధ్యమాల ద్వారా కూడా రైతులు,ఇతర లబ్దిదారులలో అవగాహన కల్పించడానికి కృషిచేస్తున్నారు. హార్టికల్చర్ (కొబ్బరి), సరిహద్దు కందకాలు, ఫారం పాండ్ పర్యవేక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీఓ కామేశ్వరరావు, జేఈ నరేంద్ర కుమార్ టి ఏ లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల ఆకస్మిక పరిశీలన

విశాలాంధ్ర-గరివిడి: మండలంలోని దువ్వం గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను జిల్లా నీటి యాజమాన్య సంస్థ, విజయనగరం సంచాలకులు శ్రీమతి ఎస్. శారదా దేవి గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్శనలో ఉపాధిహామీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, పండ్ల తోటల పెంపకంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించి, ఎక్కువ మంది రైతులకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల పొలాల గట్లపై కూడా మొక్కలు నాటే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే కనీస వేతనం రూ.307/-వచ్చే విధంగా పనులు చేయించుకోవాలని వేతనదారులకు సూచించారు. ప్రతి కుటుంబానికి 100 రోజులు ఉపాధి కల్పించే దిశగా కృషి చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ వరలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రవేశాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: భవానినగర్ లో డాక్టర్ వరలక్ష్మి వ్యాయామ కళాశాలలో 2025-2027 సంవత్సరమునందు ప్రవేశములు ఓసి,ఓబిసి,ఈడబ్ల్యూఎస్ లనందు స్పాట్, మేనేజ్మెంట్, ప్రవేశములు ఇవ్వబడును, అడ్మిషన్స్ కావలసిన విద్యార్థులు తగిన ధ్రువపత్రాలను పట్టుకుని ఈ నెల 16వ తారీఖులోపు కళాశాలను సంప్రదించవలేను అని కళాశాల యాజమాన్యము రాజేంద్ర ప్రసాధ్, డాక్టర్ వరలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.భార్గవ రామ్ తెలియజేసారు.

వాలంటీర్ టీచర్లకు శిక్షణ

వయోజన విద్య సామాజిక బాధ్యత

డిడిఓ హేమ సుందర్ రావు

విశాలాంధ్ర -మెరకముడిదాం: మండల ప్రజా పరిషత్, వెలుగు కార్యాలయంలో వయోజన విద్యా వాలంటీర్ టీచర్లకు శిక్షణ తరగతులు గురువారం ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిడిఓ హేమ సుందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిడిఓ హేమ్ సుందర్ రావు మాట్లాడుతూ వయోజన విద్య అక్షరాంధ్ర అక్షరాస్యతా కార్యక్రమములో భాగంగా వయోజన విద్య అంటే పెద్దలు తమ విద్యభ్యసాన్ని కొనసాగించడానికి లేదా కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి చేసే అభ్యాసంగా చెప్పవచ్చును. ఇది ప్రాథమిక, మాధ్యమిక, మాధ్యమికోన్నత విద్యులకు సమానమైన విద్యను అందిస్తుంది. వయోజన విద్య యొక్క ముఖ్య లక్ష్యాలు అక్షరాస్యతను పెంపొందించడం, లింగ అంతరాన్ని తగ్గించడం ప్రాంతీయ అసమానతులను తగ్గించడం పెద్దలు తమ జ్ఞాన నైపుణ్యాల వైఖరులను మెరుగుపరుచుకోవడానికి క్రమబద్ధంగా చేసే విద్యా కార్యకలాపాలుగా చెప్పాలి. ఈ విద్యా వల్ల అక్షరాస్యత రేటును పెంచడం "సామాజిక బాధ్యతగా" వాలంటీర్ టీచర్లు తీసుకోవాలని కోరారు

దివ్యాంగుల విద్యాభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యం

- జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ సూర్యారావు

విశాలాంధ్ర - గరివిడి: దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ ఎస్. సూర్యారావు తెలిపారు. గురువారం స్థానిక కొండపాలెం ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల మంజూరుకు వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం 4,999 మంది దివ్యాంగ విద్యార్థులు చదువుతున్నారని చెప్పారు. వీరిలో 546 మంది విద్యార్థులకు భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. అదనంగా 270 మంది విద్యార్థులకు ఇంటి వద్ద విద్యా సేవలు, 236 మందికి ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నామని వివరించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించబడినట్లు చెప్పారు. ఈ పిల్లలకు అవసరమైన ఉపకరణాలు, ఉపకార వేతనాలు కూడా అందజేస్తున్నామని, ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఉపకార వేతనాలను ఇప్పటికే తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యాంగ సంక్షేమ పథకాలను తల్లిదండ్రులు పూర్తిగా వినియోగించుకోవాలని సూర్యారావు కోరారు. ఈ నిర్ధారణ శిబిరంలో చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని గుర్ల, గరివిడి, మెరకముడిదాం, చీపురుపల్లి మండలాల నుండి మొత్తం 145 మంది దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 115 మంది వివిధ ఉపకరణాల మంజూరుకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పి. రామారావు, డీ. అప్పన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీ. రాము, సహిత విద్య సహా కోఆర్డినేటర్ ఎమ్. భారతి, నాలుగు మండలాల ప్రత్యేక ఉపాధ్యాయులు, పలువురు తల్లిదండ్రులు, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ద్విచక్రవాహనాల స్టాండ్ ఉన్నా వినియోగం తక్కువ!

-వాహనదారుల నిర్లక్ష్యం

- ప్రయాణికులకు ఇబ్బందులు

- అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్

విశాలాంధ్ర-రాజాం: రాజాం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ద్విచక్రవాహనాల పార్కింగ్ స్టాండ్‌ను కొద్ది రోజుల క్రితమే ఏర్పాటు చేసినప్పటికీ, వాహనదారులు దానిని వినియోగించకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. కాంప్లెక్స్ ముందు ప్రధాన రహదారిపైనే చాలామంది తమ బైక్‌లను నిలిపేస్తుండటంతో ట్రాఫిక్‌కు ఆటంకం ఏర్పడుతోంది. రోడ్డు మార్గం బస్సులు తిరుగడానికీ, ప్రయాణికులు వచ్చిపోయే సమయాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాంప్లెక్స్ ఆవరణలో సరైన స్థలం, సౌకర్యాలు ఉన్నప్పటికీ వినియోగం తక్కువగా ఉండటం ప్రజల్లో నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. కొంతమంది వాహనదారులు "లోపల నిలిపితే బయటకు తీసుకురావడానికి టైమ్ పడుతుంది" అనే కారణంతో బయటే వాహనాలను నిలిపేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో ప్రయాణికులు మాత్రమే కాకుండా ఆర్టీసీ సిబ్బందికి కూడా ఇబ్బందులు కలుగుతున్నాయి. బస్సులు కాంప్లెక్స్‌లోకి ప్రవేశించే సమయంలో రహదారి అడ్డుగా ఉన్న వాహనాలను తొలగించేందుకు పోలీసులు తరచూ జోక్యం చేసుకోవాల్సి వస్తోంది. పలువురు ప్రయాణికులు మాట్లాడుతూ "కాంప్లెక్స్ లోపల ఏర్పాటు చేసిన స్టాండ్‌ను సక్రమంగా వినియోగించేలా ఆర్టీసీ, పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటే క్రమం వస్తుంది. స్టాండ్‌లో తగిన సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, పార్కింగ్ పద్ధతిని కచ్చితంగా అమలు చేయాలి" అని సూచించారు. ఆర్టీసీ అధికారులు కూడా వాహనదారులు సహకరిస్తే కాంప్లెక్స్ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ద్విచక్రాల వాహనాల స్టాండ్ ను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

అంగన్‌వాడీ పాఠశాల సమన్వయము దిశగా అడుగులు

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో అంగన్‌వాడీ సెంటర్లను సమీప పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి సంబంధించి పరిశీలనలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు, జిల్లా విద్య శాఖాధికారి మాణిక్యం నాయుడు మరియు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విమల రాణి గురువారం భోగాపురం విద్యా వనరుల కేంద్రంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, మాణిక్యం నాయుడు మాట్లాడుతూ, విజయనగరం జిల్లాలో భోగాపురం మండలంను ఈ ప్రాజెక్టను పైలెట్ ప్రాజెక్ట్‌గా అమలు చేయాలని నిర్ణయించారన్నారు. ఈ మండలంలో 91 అంగన్‌వాడీ సెంటర్లు,72 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో పాఠశాల ప్రాంగణంలో అంగన్‌వాడీ సెంటర్లు ఏర్పాటు చేసే అవకాశం ఉన్న సెంటర్ల సంఖ్యను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం, మండలంలో 10 అంగన్‌వాడీ సెంటర్లు ప్రాథమిక పాఠశాలల్లో ఉన్నాయని, మరో 2 సెంటర్లు 300 మీటర్ల దూరంలో ఉన్నాయని అధికారులు తెలిపారు. అంగన్‌వాడీలను పాఠశాల ప్రాంగణంలో కలపడం వలన 1వ తరగతిలో విద్య ప్రారంభం అవ్వడంలో సజావుగా మార్పు తేవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా, అంగన్‌వాడీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయుల మధ్య మంచి సంబంధాలు ఏర్పడటం, చురుకైన సమాజం కోసం సహకారం పెరగడం కూడా ఈ ప్రాజెక్టు ద్వారా సాధ్యమవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు రమణమూర్తి, చంద్రమౌళి, ఐసిసిఎస్ సిడిపిఓ లావణ్య మరియు పాల్గొన్నారు.

తడి చెత్త పొడి చెత్త సేకరణ పై స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర

రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేశ్వర ఆధ్వర్యంలో శిక్షణ

విశాలాంధ్ర -బొబ్బిలి: పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్ నందు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే సాలిడ్ వేస్ట్ మేనేజమెంట్ కు సంబంధించి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ముందుగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా స్టీల్ వాటర్ బాటిల్స్ ను మున్సిపల్ సిబ్బందికి అందజేస్తూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రా పోస్టర్ ను స్టేట్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఎల్. వెంకటేశ్వర రావు మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర శిక్షణ కోఆర్డినేటర్ వెంకటేశ్వర రావు శిక్షణ సిబ్బందితో వార్డ్ శానిటేషన్,వెల్ఫేర్ మరియు ఎమినిటీ సెక్రేటరీలు మరియు శానిటేషన్ మేస్త్రీ లకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మరియు సర్వీసు డెలివరీ అండర్ స్వచ్ఛ భారత్ మిషన్ (యూ) 2.0 కింద శిక్షణ ఇచ్చారు . ఈ శిక్షణా కార్యక్రమంలో అర్బన్ శానిటేషన్ చట్టములు, రూల్స్ ,వార్డు లెవెల్ ప్లానింగ్, బెస్ట్ ప్రాక్టీసెస్, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ పలు అంశాలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.కిరణ్కుమార్, మేనేజర్ పివిటి రాఘవాచార్యులు, టిపిఆర్ఓ జగన్మోహనరావు, ఆర్ఓఎం నాగరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళి, పర్యావరణ ఇంజనీర్ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమం అమలుకు చర్యలు

100% రికవరీ సాధించాలి

ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలి

విశాలాంధ్ర-రాజాం: రాజాం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం వెలుగు కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో "మన డబ్బులు-మన లెక్కలు" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని నిర్ణయించారు. అధ్యక్షతన రౌతు వెంకటమ్మ, సమావేశానికి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ. చిరంజీవి, స్త్రీనిధి ఏజీఎం చిట్టిబాబు హాజరయ్యారు. డీపీయం చిరంజీవి మాట్లాడుతూ సిఐఎఫ్ కింద రూ.40 లక్షల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు 652 మహిళా సంఘాలకు రూ.5.21 కోట్లు రుణాలుగా మంజూరు చేశామని తెలిపారు. ఈ రుణాలను 9 శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలన్నారు. రికవరీ 100% సాధించే గ్రామ సంఘాలకు 3% ప్రోత్సాహక వడ్డీగా తిరిగి ఇవ్వనున్నట్టు తెలిపారు. మండల సమాఖ్యలు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచుకోవాలని, మూడు నెలలకు ఒకసారి అంతర్గత ఆడిట్ నిర్వహించాలని సూచించారు. "మన డబ్బులు-మన లెక్కలు" యాప్ ద్వారా సభ్యులు తమ పొదుపులు, అప్పులు, వాయిదాలు సులభంగా తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం భవాని, స్త్రీనిధి మేనేజర్ సుధాకర్, ఎల్సిసి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచముఖి ఆంజనేయస్వామి కి పంచామృత అభిషేకం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం గర్భాం గ్రామంలో కార్తీక బహుళ నవమి గురువువారం మఖ నక్షత్రం రోజున శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మూలవిరాట్టకు పంచామృత అభిషేకం భక్తులు చేతులు మీదుగా ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి మూల మంత్రం మన్యుసుక్త రుద్ర మరియు హరిహర సుత అయ్యప్ప స్వామి మూల మంత్రం హవనం విశేషం గా అష్టద్రవ్యములతో లక్ష్మీగణపతి మూలమంత్ర హవనం జరిపించటం జరిగింది. ఈ కార్యక్రమంనకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు అయ్యారు. పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలోమూలవిరాట్టుకు పంచామృత అభిషేకంను ఆలయ అర్చకులు ఆరవెల్లి రామకృష్ణ శర్మ, శేషారావు శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధర్మకర్త స్వర్గీయ తాడ్డి కృష్ణారావు కుమారులు తాడ్డి వెంకటేష్, తాడ్డి చంద్రశేఖర్ (బైరీపురం ఎఎంసీ చైర్మన్)పాల్గొన్నారు.

వరి పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో నందిగాం గ్రామం లో నల్ల.జోగినాయుడు రైతు పొలం లో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఫసల్ భీమ (పి ఎం ఎఫ్ భి వై)ఉచిత పంటలు బీమా కు సంబంధించి పంట కోత ప్రయోగం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క రైతు పొలం లో 5లి5 మీటర్ లో ప్రదేశం లో 14.720 గ్రాములు దిగుబడి వచ్చింది. సుమారుగా 2147 కేజీలు వరకు రావచ్చు. ఈ కార్యక్రమం లో ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం విజయనగరం నుండి పి.సి నందా గణాంక అధికారి (ఎస్ ఓ)మరియు మండల సహాయ గణాంక అధికారి యు.సురేష్ మరియు వి ఆర్ ఓ ఏ.శ్రీనివాసరావు మరియు వి ఏ ఏ. డి.వాసవి మరియు ఏ/సి ఇన్స్యూరెన్స్ ఎల్. గోవర్ధన మరియు రైతులు పాల్గొన్నారు. మన మండలంలో 88 పంట కోత ప్రయోగాలు జరుగుతున్నాయి. అయితే ఈ పంట కోత ప్రయోగం వల్ల జిల్లా మరియు మండల యొక్క దిగుబడులు అంచనాలు, దాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్య సేకరణ మరియు రైతులుకు పంట నష్టపోయిన యెడల ఉచితంగా పంటల భీమా వర్తిస్తుంది. రైతులు అందరు కూడా ఈ విషయాన్ని గ్రహించి ఎంపిక చేసిన పంట కోత ప్రయోగం కోసిటప్పుడు ముందుగా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లుకు తెలియజేయావల్సిందిగా తెలిపారు.

ఇందుకూరి సుధారాణి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాలు

విశాలాంధ్ర -శృంగవరపుకోట: మండలం లో పలు గ్రామాల్లో రాష్ట్రటూరిజం డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. కాగా ఈ సమావేశం లో గ్రామాల్లో పలు సమస్యలు, తాజ రాజకీయ పరిస్థితులు, రానున్న స్థానిక ఎన్నికల సన్నాహాలు మరియు పలు కీలక అంశాలు చర్చించారు వాటితో పాటు స్థానిక బొడ్డవర లో జిందాల్ నిర్వాసితులు గత 152 రోజులు గా నిర్వహిస్తున్న నిరసనలు, నిరాహార దీక్షల పట్ల తమ మద్దతు తెలియజేశారు. నిర్వాసితుల ను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు గా తమ పై ఉంది అంటూ నిర్వాసితులకి ఎప్పుడు అవసరమైనా వారికి కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని భారీ స్థాయిలో ప్రజా మద్దతు ను ఇవ్వాలి అని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే తమ నాయకుల మీద బైండ్ ఓవర్ కేసులు పెట్టారు, గ్రామ సభలకి అడ్డు తగిలారు అని, ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధుల హక్కులకి భంగం కలుగుతున్నాయి, ఈ అన్యాయాలను సమిష్టి గా ఎదుర్కోవాలి అని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశాలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ సండి సోమేశ్వరావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ గానివాడ సంతోషి కుమారి తిమిడి సర్పంచ్ వబ్బిన త్రినాథమ్మ, ఎంపీటీసీలు వాకడ సింహాచలం, మజ్జి దేవి నాయకులు బోజంకి గోవింద్, కారుకొండ వెంకటరావు, వబ్బిన సతీష్, కాటమయ్య, చామలపల్లి బుజ్జి మరియు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా గ్రంథాలయ సేవా సంఘం

విశాలాంధ్ర-విజయ నగరం రూరల్: ఈ నెల 14 నుండి 20 వరకు జరుగబోయే 58వ జాతీయ గ్రంథాల య వారోత్స వాలను ఘనంగా నిర్వహించనున్నామని జిల్లా గ్రంథాల య సేవాసంఘం గౌరవ అధ్యక్షులు నాలుగెస్సులరాజు, అధ్యక్షులు ఎర్నాయుడు, వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్‌లు తెలియజేసారు. ఈ మేరకు గురువారం సంఘ కార్యాలయంలో వారోత్సవాలకు సంభందించిన షెడ్యూల్ కరపత్రాలను మీడియాకు విడుదల చేసారు. అనంతరం మాట్లాడుతూ 14 న ఎం. ఆర్. కాలేజ్ లో ఉదయం 10 గం.లకు వారోత్సవాల ప్రారంభం కార్యక్రమం ఉంటుందని, 15 న ఉదయం 10 గం.లకు కోట జంక్షన్, మరియు ఆర్ %ఎ% బి జంక్షన్ లలో 'పుస్తక హుండీ' కార్యక్రమం ఉంటుందని, 16 న జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకొని గాజులరేగ శాఖా గ్రంథాలయంలో సీనియర్ పాత్రికేయులకు సత్కార కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే 17 న ఆర్ %ఎ% బి జంక్షన్ వద్ద పుస్తక ప్రదర్శన మరియు సగం ధరకే పుస్తకాలు అమ్మకం, 18 న ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో మధ్యాహ్నం 2 గం. లకు పుస్తక వితరణ, 19 న మహిళా దినోత్సవాన్ని ఉదయం 10 గం. లకు గురజాడ గ్రంథాలయంలో నిర్వహిస్తున్నామని, సాయంత్రం 6 గం. లకు పుస్తక పరిచయం కార్యక్రమం అలాగే 20 న వ్యాసరచన విజేతలకు బహుమతి ప్రధానం వుంటాయని తెలిపారు. వీటితో బాటు జిల్లా వ్యాప్తంగా మండల కన్వీనర్ లు ఆధ్వర్యంలో సదస్సులు, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలంతా ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమం లో ఉపాధ్యక్షులు కె. దయానంద్, ప్రధాన కార్యదర్శి రత్నాల బాలకృష్ణ, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు ఎం.వి.ఎన్ వెంకటరావు, సంఘం పట్టణ కన్వీనర్ త్యాడా ప్రసాద్ పట్నాయక్, గమ్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వేమలి చైతన్య బాబు, శ్రీ రామ్మూర్తి, కాశినాయుడు పాల్గొన్నారు.

అక్రమ భవనాల క్రమబద్ధీకరణ పునరుద్ధరణకు పురపాలక శాఖ నోటిఫికేషన్ జారీ

జయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం: అక్రమ భవనాల క్రమబద్ధీకరణ పునరుద్ధరణకు పురపాలక శాఖ నోటిఫికేషన్ జారీ చేసిందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ ప్రకటనలో తెలిపారు. 120 రోజుల వ్యవధిలో దరఖాస్తుల గడువు నిర్దేశిస్తూ పురపాలక శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది అన్నారు. దీని ప్రకారం గుర్తింపు పొందిన టెక్నికల్ పర్సన్ల ద్వారానే దరఖాస్తులు అప్లోడ్ చేయాలి. ప్రాథమిక రుసుము రూ. 10 వేలతోపాటు ఇతర చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. యాజమాన్య ధృవీకరణ పత్రం (ఈసీ), గతంలో మంజూరు చేసిన ప్లాన్ (అందుబాటులో ఉంటే), ప్రస్తుత తేదీలతో స్టాంప్ ఫొటోలు, నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మించిన అక్రమ కట్టడాల ప్రాంతాన్ని గుర్తిస్తూ డ్రాయింగ్లు, రోడ్ల విస్తరణకు సమర్పించాల్సిన ఇండెమిటీ బాండ్, కట్టడ స్థిరత్వ సర్టిఫికెట్, అగ్నిమాపక, ఎయిర్పోర్టు అథారిటీ, ఇతర సంబంధిత ప్రభుత్వ విభాగాల నిరభ్యంతర పత్రాలు జత చేయాల్సి ఉంటుంది. బీపీఎస్-2025లో భాగంగా 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31వ తేదీ లోపు ఉన్న అక్రమ కట్టడాలకు సంబంధించిన వాటినే క్రమబద్ధీకరణ పునరుద్ధరణ పరిగణనలోకి వస్తాయి. రాజధాని నగర పరిధిలో భవ నాలకు మినహాయింపు ఉంటుంది. ప్లాటు సైజు, ఉల్లంఘనలకు అనుగుణంగా చదరపు అడుగు 40 నుంచి 400 రూపాయల వరకు పీనలైజేషన్ చార్జీలు చెల్లించాలి. అపార్టుమెంట్లు, ఫ్లాట్ల విషయంలో అక్రమకట్టడాలకు రూ. 20 వేల నుంచి 80 వేల వరకు (ఒక్కో ప్లాటు), అక్రమ ఫ్లోర్లకు అయితే చదరపు అడుగు 120 నుంచి 200 వరకు చెల్లించాలి. 1997 డిసెంబర్ 31 నాటికి ముందు నిర్మించిన భవనాలకు 25 శాతం, నోటిఫైడ్ స్లమ్స్ (మురికివాడలు)ల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటికి ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుంది. మిగిలిన పీనలైజేషన్, బిల్డింగ్ పర్మిట్ ఫీజు, అభివృద్ధి చార్జీలు, బెటర్మెంట్ చార్జీలు, ఇంపాక్ట్ ఫీజు, అదనపు ఫీజులు వర్తించవు. ప్రభుత్వ ఆక్రమణలు, న్యాయపరమైన వివాదాలు, యూఎల్సీ- మిగులు, ట్యాంక్ బెడ్స్, డ్రైన్లు, సీఆర్‌ఎడ్, పర్యావరణ ఆంక్షలు ఉన్న ప్రాంతాలకు బీపీఎస్ అమలు చేయరు. లేఔట్ల బహిరంగ స్థలాలు, రిక్రియేషన్ జోన్లు, పార్కింగు నిర్దేశించిన స్థలాల విషయంలో మినహాయింపు ఉంటుంది. బీపీఎస్-2025 తో ప్రభుత్వం ఆచరణాత్మకమైన అడుగు వేసిందని సురేష్ కుమార్ స్పష్టం చేశారు. 2025 ఆగస్టు 31కి ముందు చేసిన నిర్మాణాలను క్రమబద్ధీకరించడానికి ఇదో చివరి అవకాశమన్నారు. ఈ గడువు తర్వాత, ప్రభుత్వం అక్రమ కట్టడాల విషయంలో కఠినమైన చర్యలు అమలు చేస్తుందని అన్నారు. ప్రణాళికాబద్ధమైన అనధికార నిర్మాణాన్ని సహించ చేదిలేదన్నారు. బీపీఎస్.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

జిందాల్ నిర్వాసితుల పట్ల ఎందుకు అంత మౌనం?

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు



విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్): మండలంలో బొడ్డవర గ్రామంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ, వైఎస్ఆర్సీపీ పార్టీ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న ధర్నాలు, ఇతర ప్రజా సమస్యలపై చేపట్టిన పోరాటాలను అభినందించారు. అలాగే రాజయ్యపేట బల్క్ డ్రగ్స్ పరిశ్రమల విస్తరణకు వ్యతిరేకంగా మత్స్యకారుల పక్షాన నిలుస్తున్న వైఎస్ఆర్సీపీ నేతల కృషిని కూడా ప్రశంసించారు. అయితే, ఇదే సమయంలో ఆయన తీవ్రంగా స్పందిస్తూ జిందాల్ నిర్వాసితులు గత 153 రోజులుగా నిరాహార దీక్షలు, నిరసనలు చేస్తున్నా ఎవరూ వారిని పట్టించుకోవడం లేదు ఎందుకు అని ప్రశ్నించారు. ప్రభుత్వం మౌనంగా ఉండటం ఒకవైపు బాధాకరం, కానీ ప్రతిపక్షం కూడా ఈ బాధిత రైతుల గోడును వినకపోవడం మరొక వైపు విచారకరం అని అన్నారు. 2006-07 లో వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఇక్కడ జిల్లా పెద్దలు చెప్పారని ఈ నాలుగు పంచాయతీలు నాయకులు కలసి భూములు ఇచ్చారు, కంపెనీ కట్టలేదని అందరూ వ్యవసాయం చేసుకుంటున్న తరుణం లో 2023లో జి. ఓ.యం.ఎస్ 14 ద్వారా ఎంఎస్ఎంఇ పార్క్ కు జీవో ఇచ్చారు. దీనికి వ్యతిరేకంగా నాడు రైతులు పోరాటం చేస్తే నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకి అనుకూలంగా భూమి పూజను ఆపి రైతులకు అండగా నిలబడ్డారు. మరి నేడు రైతులకు అండగా నిలబడాలని కోరారు. ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన వైయస్సార్సీపి పార్టీ, నిర్వాసితులకి అండగా నిలబడకపోవడం, ప్రజల్లో చర్చనీయాంశము అయింది అని, ఇటు ప్రభుత్వం గానీ ప్రతిపక్షం గానీ స్పందించడం లేదు. అలాంటప్పుడు సామాన్య ప్రజల సమస్యలను ఎవరు వింటారు? అని ఆవేదన వ్యక్తం చేశారు.

మున్సిపల్ కమిషనర్ గా రామచంద్రరావు బాధ్యతలు

పట్టణ అభివృద్ధికి కృషి-పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్న కమిషనర్

విశాలాంధ్ర-రాజాం: రాజాం మున్సిపల్ కమిషనర్ గా రామచంద్రరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో మొక్క నాటారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది ఆయనకు పూల బొకే అందించి స్వాగతం పలికారు. తరువాత మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించిన రామచంద్రరావు మాట్లాడుతూ ు రాజాం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పట్టణ పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ నిర్వహణ, వీధి దీపాల మరమ్మత్తు వంటి ప్రాథమిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. ప్రజల సహకారంతో పట్టణాన్ని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచే దిశగా చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం తన ప్రాధాన్యత అని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉన్నప్పుడల్లా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు. అదనంగా, మున్సిపల్ సిబ్బంది విధి నిర్వాహణలో క్రమశిక్షణ పాటించాలని, ప్రతి ఒక్కరూ ప్రజలకు సేవభావంతో వ్యవహరించా లని సూచించారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాల్లో పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంపొందించడం, పెండింగ్ పనులను వేగవంతం చేయడం, పార్కులు, రోడ్లు, కాలువలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని కమిషనర్ రామచంద్రరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్. శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్.ప్రసాద్, ఏఈ.వెంకట్ రామ్ రాజ్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల కోసం మెగా సహాయ పరికరాల నిర్ధారణ శిబిరం ఎంఈఓ ఎన్ నాగభూషణరావు



విశాలాంధ్ర-వేపాడ: శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలోని శృంగవరపుకోట, వేపాడ, కొత్తవలస, లక్కవరపుకోట, జామి మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 18 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష మరియు పాఠశాల విద్యాశాఖల ఆధ్వర్యంలో మెగా సహాయ పరికరాల నిర్ధారణ శిబిరం నిర్వహించబడున ని మండల విద్యాశాఖ అధికారి ఎన్. నాగభూషణరావు అన్నారు..ఈ అసెస్మెంట్ క్యాంపు 15న శనివారం ఉదయం 8 గంటల నుండి శృంగవరపుకోట ఎంఈఓ కార్యాలయంలోని భవిత కేంద్రం వద్ద ప్రారంభమవుతుందని వేపాడ మండల విద్యాశాఖాధికారులు ఎన్. నాగభూషణరావు మరియు పి. బాలభాస్కరరావులు తెలిపారు. ఈ శిబిరంలో శారీరక, మానసిక, చలన, వినికిడి లోపం వంటి వివిధ రకాల వైకల్యాలతో ఉన్న పిల్లలను వైద్య నిపుణులు అసెస్మెంట్ చేసి, వారికి అవసరమైన వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్, ఎం.ఆర్ కిట్స్, ట్రై సైకిల్స్, రో లెటర్స్, క్యాలిబర్స్, క్రచ్చెస్ వంటి ఉపకరణాలను త్వరలో అందించనున్నారు. శిబిరానికి హాజరయ్యే పిల్లలకు టీ, స్నాక్స్, భోజన వసతి కూడా ఉచితంగా కల్పించబడుతుంది. విద్యార్థులు ఆధార్ కార్డు, వైకల్య సర్టిఫికేట్ యూ.డి.ఐ.డి. కార్డు రేషన్ కార్డు రెండు ఫోటోలు (జెరాక్స్ సహా)వేపాడ రిసోర్స్ టీచర్లు: ఎన్. సత్యవతి (7730083790) చి. జయంతి (9392839202) అందించాలన్నారు. ఈ శిబిరం ద్వారా నియోజకవర్గంలోని దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందించి,వారి విద్యా ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడమే లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఫార్మసీ రంగంలో టెక్నాలజీ జోడిస్తే మెరుగైన ఉపాధి

జేఎన్టీయూ వై ఛాన్సర్ వివి సుబ్బారావు
విజయనగరంలో జేఎన్టీయూ ఫార్మసీ కోర్స్ ప్రారంభం
విద్యార్థులు ఆహ్వానం పలికిన రిజిస్ట్రార్ జయ సుమ..
ఔషదాయాల తయారులో ఉత్తరాంధ్ర హబ్
ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈశ్వర్ కుమార్.

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రస్తుతం అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారాఉపాధి అవకాశాలుతగ్గిపోతున్నాయని, అయితే ఫార్మసీరంగంలో టెక్నాలజీని జోడించి, స్వతహాగా విద్యార్థులును తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆ విధంగా ఫార్మసీ కోర్సును తీర్చిదిద్దుతామని విజయనగరం జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వి .వి సుబ్బారావు తెలిపారు.. గురువారం జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ బ్రాంచ్ ప్రారంభించారు. ఇందులో బీఫార్మసీ కోర్సును ఆయన లాంఛనంగా ప్రారంభించి విద్యార్థులను స్వాగతించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సమాజంలో ఔషధ శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. దేశ విదేశాల్లో ఫార్మసీ రంగంలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇటీవల కోవిడ్ సమయంలో భారతదేశం ఉత్పత్తి అయిన ఫార్మసీ ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలు గుర్తించాయని కొనియాడారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దొర కొన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయి అన్నారు గౌరవ అతిథి గా విచ్చేసిన యూనివర్సిటీ రిజిస్టార్ ప్రొఫెసర్ జయసుమ మాట్లాడుతూ యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, విద్యార్థుల ప్రతిభను నిరూపించుకొని పోటీతత్వంతో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన ఆంధ్ర యూనివర్సిటీ ఫార్మసిటికల్ సైన్స్ ప్రొఫెసర్ ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలకు ఫార్మసీ విభాగం ప్రత్యేక హబ్ గా ఉందని ఉపాధి అవకాశాలకు యొక్క ప్రాముఖ్యతను, ఈ యూనివర్సిటీలో ఏర్పాటు చేయడానికి కారణాలను వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. ఫార్మసీ కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ హేమ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్, మరియు సిబ్బందిఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ డైరెక్టర్స్ ప్రొఫెసర్ కే.సి.బీ రావు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రాజేశ్వరరావు, వైస్‌బు ప్రిన్సిపాల్ జి.జె .నాగరాజు, ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు హాజరయ్యారు...

చేపల కంచెరులో డీసీసీబీ బ్యాంకు రికవరీ డ్రైవ్

విశాలాంధ్ర-భోగాపురం : మండలంలో చేపలకంచేరు గ్రామంలోని మహిళా సంఘాలకు 2022లో డీసీసీ బ్యాంకు ద్వారా మంజూరైన రుణాలు ఇప్పటివరకు తిరిగి చెల్లింపులు జరగకపోవడంతో, అవి మొండి బకాయిలుగా మారాయి. ఈ నేపథ్యంలో, డీసీసీబీ, వెలుగు సంయుక్తంగా చేపలకంచేరు గ్రామంలో రికవరీ డ్రైవ్ నిర్వహించారు. ఈ రికవరీ డ్రైవ్‌లో డీసీసీబీ-భోగాపురం శాఖ మేనేజర్ బెహరా రమేశ్, ఏపీఎం పీ.శ్రీనివాసరావు, శాఖ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, భోగాపురం ప్యాక్స్ సీఈఓ ఏ.ఈశ్వరరావు,వెలుగు శాఖ సీసీలు శ్రీనివాసరావు ,బి.సత్యనారాయణ పాల్గొన్నారు. వారు గ్రామాన్ని సందర్శించి, మహిళా సంఘ సభ్యులతో చర్చలు జరిపారు. రికవరీ డ్రైవ్ సందర్భంగా, డీసీసీబీ-భోగాపురం శాఖ మేనేజర్ బెహరా రమేశ్ మాట్లాడుతూ,ఈ రుణం ప్రజల డబ్బు. సమయానికి చెల్లింపులు చేయకపోవడం వలన బ్యాంకు ఇబ్బందులు ఎదుర్కొంటుంది. అందువల్ల, అన్ని సంఘాలు, సభ్యులు తక్షణమే బాకీలు చెల్లించి మాకు సహకరించాలి. లేకపోతే, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

రాజాం శిశు సంక్షేమ శాఖ అడిషనల్ పి.ఓ.గా చౌదరి సన్యాసమ్మ బాధ్యతలు స్వీకారం

విశాలాంధ్ర-రాజాం: రాజాం శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) అదనపు ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా చౌదరి సన్యాసమ్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శాఖ సిబ్బంది ఆమెను పూలమాలలతో స్వాగతించి అభినందనలు తెలిపారు. సన్యాసమ్మ గతంలో రాజాం ఐసీడీఎస్‌లో సూపర్వైజర్‌గా పనిచేశారు. తన కృషి, నిబద్ధత, సేవా ధోరణి ఆధారంగా ఆమెకు పదోన్నతి లభించి కృష్ణా జిల్లా పామర్రు సిడిపిఓగా నియమితులయ్యారు. అనంతరం రాజాం శిశు సంక్షేమ శాఖ అడిషనల్ పి.ఓ.గా బదిలీ అయి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ు పిల్లల పోషకాహార మెరుగుదల, బాలికల రక్షణ, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుపై దృష్టి సారిస్తానని తెలిపారు. రాజాం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయడానికి చర్యలు చేపడతానని పేర్కొన్నారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు పాల్గొన్నారు.

2002 లో నమోదైన ఓటర్లను 2005తో సరిపోల్చే విధానాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-విజయనగరం : భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర సీఈవో సూచనలతో 2002 లో నమోదైన ఓటర్లను 2005 సంవత్స రంతో సరిపోల్చే విధానాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని బూత్ లెవెల్ అధికారులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు గురువారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ (సర్) విధానం ద్వారా ఓటర్ల వివరాలు సరిపోల్చే ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఆయా ఓటర్ల వివరాలు సరిపోల్చాలన్నారు. వాస్తవానికి విజయనగరం నియోజకవర్గం ఈ విధానం అమలు లో వెనుకబడి ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ ద్వారా ఎటువంటి అవకతవకులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, ఈడిటి గాంధీ పాల్గొన్నారు.

హత్య కాదు.. ఆత్మహత్య : సిఐ శంకర్రావు

విశాలాంధ్ర -చీపురుపల్లి: చీపురుపల్లి మండలం పుర్రెయ్యవలస గ్రామ సమీపంలో నేల బావిలో నేల బావిలో తేలిన ఎలకల రాము(23)అనే యువకుడి మరణం పైన చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు హత్య కాదని ఆత్మహత్యగా సాంకేతిక పరిశీలనలో తేలిందని గురువారం విలేకరులకు వివరించారు. అక్టోబర్ 8న మండలంలోని పర్యవస గ్రామ సమీపంలో గల ఇటికల బట్టిలలో వండానా శ్రీనివాసరావు వద్ద ప్రోక్ లైనర్ ఆపరేటర్ గా పని చేసిన రాము విధులను ముగించుకొని ఇంటికి చేరలేదంటూ కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి పరిశీలన జరిపామన్నారు బాధితులు తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయడంతో అదే కోణంలో ఇటుక బట్టీల వద్ద పనిచేస్తున్న వాచ్మెన్ తో పాటు సుమారు ఏడుగురిని విచారణ జరిపిన తర్వాత పోస్టుమార్టం నిర్వహించి తుది నివేదిక వచ్చిన అనంతరం మరణం పైన మిస్టరీ వీడిందన్నారు. మృతుడు రాము పనిచేసిన చోట యజమాని వండాన సన్యాసిరావుతో గొడవపడి ఆర్థిక లావాదేవీలకు సంబంధించి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసు కున్నాడని పోలీసులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్ దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

ఎమ్మెల్యే లోకం నాగ మాధవి
ఎమ్మెల్యే చే పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు

విశాలాంధ్ర-డెంకాడ: పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు గురువారం మండల కేంద్రంలోని గుండాలపేట గ్రామం లో నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగమాధవి చేతుల మీదుగా సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు బి.టి. రోడ్డు నుండి సన్యాసి ఇంటి వరకు దాని అంచనా విలువరూ. 8.20 లక్షలు నిధులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈ సందర్భంగా ముఖ్యంగా గుండాలపేట గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నాణ్యతతో కూడిన ఈ రోడ్డు నిర్మాణం గ్రామ ప్రజల రాకపోకలను సులభతరం చేస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వైభవాని యువ పి ఆర్ డి శ్రీనివాసరావు సంబంధిత శాఖ అధికారులు ఎంపీపీ బటుపల్లి వాసుదేవ రావు, కూటమి ప్రభుత్వ నాయకులు పాలు శ్రీను, పైల శంకర్, తొత్తడి ప్రకాష్, స్వామి మొదలగు వారు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కుమ్మపల్లిలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ సూర్యనారాయణ



విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కుమ్మపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పూర్తయిన పనులను ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కుమ్మపల్లి గ్రామానికి చెందిన రైతు కడియాల గంగులకు సంబంధించిన పూర్తయిన క్యాటిల్ షెడ్ ను పరిశీలించారు. అనంతరం దొగ్గ లక్ష్మి అనే రైతు వద్ద నిర్మితమైన ఫార్మ్ పాండ్ ను సందర్శించి, దాని ఉపయోగం మరియు ప్రయోజనాలను వివరించారు. అలాగే లోకిరెడ్డి స్వామి నాయుడు అనే రైతు వద్ద కంపోస్ట్ పిట్ ను 553 సైజులో తవ్వే విధంగా ఉపాధి కూలీలకు సూచనలు చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఏపీఓపి ఆదిలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, కమల, టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు మనడబ్బులు-మనలెక్కలపై అవగాహన

విశాలాంధ్ర-జామి: మండలం లోని పలు గ్రామాలలో వెలుగు శాఖ ఆధ్వర్యంలో గురువారం మహిళా సంఘాల సభ్యులకు, ఈనారీలకు మనడబ్బులు-మనలెక్కలుపై అవగాహనా ర్యాలీలు, సదస్సులను నిర్వహించారు. అవగాహనా సదస్సులలో ఎపిఎం అప్పలనాయుడు సంఘ సభ్యులకు స్త్రీనిధి,పొదుపులు, అప్పులు, బ్యాంకు అప్పులు, అంతర్గత అప్పులు,యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం,బుక్ కీపింగ్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. మండలంలోని జామి, రామభద్రపురం, పావాడ, తానవరం, అట్టాడ, భీమసింగి గ్రామాలలో ఈసదస్సులు జరిగాయి. ఈకార్యక్రమంలో సిసిలు అప్పలనాయుడు చినబాబు, కృష్ణ, వివోఎలు పాల్గొన్నారు.

14నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని శాఖాగ్రంథాల యంలో ఈనెల 14నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి ఎస్. స్వామినాయుడు తెలిపారు. 14న బాలల దినోత్సవం,15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకోవడం, 17న కవి సమ్మేళనాలు, 18నక్విజ్ పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న డిజిల్ గ్రంథాలయాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులను ఇవ్వడం జరుగుతుందన్నారు.

కూటమి ప్రభుత్వంలో పశు వైద్యానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర-డెంకాడ: కూటమి ప్రభుత్వంలో పశు వైద్యానికి ప్రాధాన్యత ఉంటుందని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు గురువారం మండల కేంద్రంలోని గుండాలపేట గ్రామంలోజిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో,రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని శాసన సభ్యులు లోకం నాగ మాధవి హాజరై ప్రారంబించారు, ఈ కార్యక్రమం లో 67 పశువులకు గర్భకోశ చికిత్సలు,43 పశువులకు సాధారణ చికిత్సలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు జిల్లా సంయుక్త సంచాలకులు మురళీ కృష్ణ ,ఉప సంచాలకులు రాధా కృష్ణ భోగాపురం సహాయ సంచాలకులు మహా పాత్రో, డెంకాడ వెటర్నరీ డాక్టర్ దినేష్ కుమార్,రఘుమండ వెటర్నరీ డాక్టర్ సాగర్, అక్కివరం వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ట్రై సైకిళ్ళకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-గుర్ల: దివ్యాంగులు మూడు చక్రాల వాహనాలకు ధరఖాస్తు చేసుకోవాలని ఎం.పి.డి.ఓ పి.రవికుమార్ లక్ష్మివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ఉచితంగా అందజేయనున్న మూడు చక్రాల వాహనాల కొరకు అర్హులైన వారు ఈ నెల 25 లోగా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. 45 సంవత్సరాల వయస్సు, రెగ్యులర్ గా చదువుతున్న విద్యార్థులు, స్వయం ఉపాధి, వ్యవసాయ అనుబంధ రంగాల్లో వేతనంతో పని చేస్తున్న పదో తరగతి అర్హత ఉన్న వారు దివ్యాంగుల ధృవపత్రం, ఆధార్ కార్డు, పదో తరగతి సర్టిఫికేట్, ఆదాయ తాజా ధృవపత్రం, విద్యార్హత పత్రం, ఉపాధి ధృవపత్రం, పాస్ పోర్టు సైజు ఫోటో జతచేసి ఆన్ లైన్ www.apdarcac.ap.gov.inలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గిరిజనులు అంటే అంత నిర్లక్ష్యమా?

ఆకులు, అలములతో నిరసన తెలియజేస్తున్న జిందాల్ నిర్వాసితులు



విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్) : బొడ్డవరలో నిర్వాసిత శిబిరం వద్ద నిర్వాసితులు గిరిజన సాంప్రదాయ ఆకులు అలములతో నిరసన చేపట్టారు ఈ సందర్భంగా చల్లా జగన్ మాట్లాడుతూ గతంలో నిరుపేదలుగా గుర్తించి జీవనోపాధి చేసుకొండని ప్రభుత్వం డీ ఫారం భూమి ఇస్తే నిర్వాసితుల వద్ద ఉన్న మొత్తం భూమిని మోసపూరితంగా వ్యవహరించి మూడు సంవత్సరాల్లో కంపెనీ కట్టి అందులో అందరికీ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, ఉద్యోగాలతో పాటు కంపెనీలో షేర్లు ఇస్తామని నమ్మబలికి భూమంతా తీసుకున్న తర్వాత 18 సంవత్సరాలు దాటిన ఎటువంటి కంపెనీ నిర్మించకుండా ఆ భూమిని అమ్మకానికి పెట్టడం అన్యాయమని, సర్వం కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని చల్లా జగన్ డిమాండ్ చేశారు. నిర్వాసితులు మాట్లాడుతూ జిందాల్ ల్లో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ లు రద్దు చేయమని కలెక్టర్ కి దరఖాస్తులు ఇచ్చాము కానీ ఆ చట్టాన్ని గుర్తించలేదన్నారు అ దరఖాస్తులను పరిశీలించి వెంటనే అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి తమ భూములు తమకి అధికార పూర్వకంగా బదిలీ చేయాలి అని డిమాండ్ చేసారు. తమకి న్యాయం జరిగే వరకూ పోరాడుతాం అని , తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని అన్నారు.గత 152 రోజుల గా నిరసన తెలియజేస్తున్నా ప్రభుత్వాలు పట్టనట్లు ఉన్నాయి నీ ఆవేదన వ్యక్తం చేశారు నిర్వాసితుల భూములు నిర్వాసితులకు ఇచ్చేవరకు పోరాడుతామన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



విశాలాంధ్ర -మెరకముడిదాం: మండల కేంద్రంలో ఆర్బి.ఐ, డి ఈ ఏ ఆఫ్ ద్వారా ఇండియన్ బ్యాంక్ సౌజన్యం తో ఎస్ ఎస్ టి (సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్) సంస్థ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు బి. శ్రీనివాసరావు జి. పాపారావు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకింగ్ పథకాలపై, సామాజిక భద్రతా పథకాలపై, డిజిటల్ బ్యాంకింగ్ పై, ప్రైవేటు ఆర్థిక సంస్థల మోసాలపై, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలపైఅటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, రిజర్వ్ బ్యాంక్ అంబుడ్స్మన్ పై అవగహన కల్పించారు.అంతే కాకుండా పి యం యస్ బి వై మరియు పి యం జె జె బి వై భీమా లు ఉంటాయి అని పి యం యస్ బి వై కి సంవత్సరానికి 20/- రూపాయలు పి యం జె జె బి వై కి సంవత్సరానికి 436/- రూపాయల ప్రీమియం చేసుకున్నట్లయితే చనిపోయిన వ్యక్తికి 2లక్షలు ఇన్సూరెన్స్ ఉంటుందని తెలియజేసినారు. కార్యక్రమంలో డి డి ఓ, ఎంపీడీఓ, ఏ.ఓ, ఏపిఎం, సీసీ లు,వి ఏ వోలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద అంత్యక్రియలకు హెల్పింగ్‌హాండ్స్ సాయం

విశాలాంధ్ర-జామి: మండలంలోని విజినిగిరి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పారశాన ముత్యాలరావు అనారోగ్యంతో అకాల మరణం చెందాడు. కానీ మృతుని అంత్యక్రియలు నిర్వహించేందుకు తగిన ఆర్థికస్తోమత లేకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్న విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన విజినిగిరి హెల్పింగ్ హాండ్స్ అసోషియేషన్ సభ్యులు మేమున్నామని వారికి అండగా నిలిచారు. మృతుని భార్య వెంకటలక్ష్మికి తమవంతుగా అసోషియేషన్ సభ్యులు రూ.20 వేలను సహాయంగా అందజేసారు. వెంకటలక్ష్మికి నాలుగు సంవత్సరా ల కుమారుడు ఉండగా, ప్రస్తుతం ఆమె నిండు గర్భిణీ. ఆమె పరిస్థితి తెలుసుకున్న అసోషియేషన్ సభ్యులు ఇకపై ప్రతీ నెలా నెలవారీగా నిత్యవసర సరుకులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అసోషియేషన్ కార్యదర్శి మిడతాన తాతంనాయుడు, సభ్యులు కిలారి కిరణ్, సైలాడ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

27వ వార్డు టీడీపీ అధ్యక్షుడిగా కింతాడ మల్లేశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : జిల్లా కేంద్రంలోని కీలకమైన 27వ వార్డులో తెలుగుదేశం పార్టీకి కొత్త అధ్యక్షుడిని నియమించారు. విజయనగరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలను గుర్తించి వార్డు కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా కింతాడ మల్లేశ్వరరావును వార్డు టీడీపీ అధ్యక్షుడిగా నియమించగా, వంకర గురుమూర్తిని ఉపాధ్యక్షుడిగా, మైలపల్లి శ్రీనివాసును ప్రధాన కార్యదర్శిగా, గోక ఈశ్వరరావు, బట్టాన చిన్న, ఎం. రమేష్‌లను కార్యనిర్వాహక కార్యదర్శులుగా నియమించారు. బెల్లాన విజయభాస్కర్, టి. వసంత్, కె. రాజాలను కార్యదర్శులుగా, తాలాడ శివకుమార్‌ను కోశాధికారిగా నియమించారు. మహిళా కమిటీలో వై. మల్లీశ్వరి అధ్యక్షురాలిగా, ఆర్. సత్యవతి ప్రధాన కార్యదర్శిగా నియామితులయ్యారు. గురువారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి వీరికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేస్తూ అందరిని కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి రవిశంకర్, సీనియర్ నాయకులు డి. రాం పైడి (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పాలాభిషేకాల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలో ధర్మపురిరోడ్డు వద్ద ఉన్నదత్త సాయి సమర్థ పీఠంలో కార్తీక మాస గురువారం సందర్భంగా దేవాలయంలో ఉన్న షిరిడి సాయిబాబా ఉత్సవ విగ్రహానికి సమర్థ సాయి సుందర మహారాజ్ ఆధ్వర్యంలో రామకృష్ణ శర్మ చేతులు మీదుగా పాలాభిషేకం ఉదయం 5:30 నుండి 10 గంటల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా అవధూత సాయి సుందర మహారాజ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోనే మొదటిగా దత్త సాయి సమర్థ పీఠంలో సాయిబాబా విగ్రహాన్ని ప్రతిష్ఠించడం జరిగిందన్నారు. అప్పటినుండి నేటి వరకు అనేక కార్యక్రమాలను నిరంతరం " నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి గురువారం సాయిబాబాకు పాలాభిషేకం, సాయంత్రం పల్లకి ఉయ్యాల సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు దేవాలయంలో భక్తుల పేరు, గోత్రలతో రుద్రాభిషేకం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఆదివారం దత్తాత్రేయ స్వామికి తైలాభిషేకం, ప్రతిరోజు దేవాలయంలో ఉన్న శివలింగానికి అభిషేకాలు నిర్వహిస్తున్నామన్నారు. గురువారం పాలాభిషేకం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు .

సమాజ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర కీలకం

పిఎస్ టిఏ జిల్లా అధ్యక్షుడు పొట్నూరు శ్రీకాంత్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సమాజ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని ప్లానింగ్ సెక్రటరీస్ టెక్నికల్ అసోసియేషన్ (పిఎస్ టిఏ) జిల్లా అధ్యక్షుడు పొట్నూరు శ్రీకాంత్ అన్నారు. ఇటీవల ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ పిఎస్ ఎస్ వి శివ ప్రసాద్, విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగాల నరసింగరావు, ప్రధాన కార్యదర్శి వేదుల సత్యనారాయణలను గురువారం సాయంత్రం అభినందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ వార్తల సేకరణలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ అనేక సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షులు ఉరిటి చైతన్యసాయి, గురజాడ అశోక్ కుమార్, కోశాధికారి వెత్సా మణికంఠ, జాయింట్ సెక్రటరీలు త్రిపురాన సందీప్ చంద్ర, ఎం. మోహన్, అసోసియేషన్ సభ్యుడు లెంక త్రినాథరావు, గ్రంధి రవికుమార్, పి. రాజేష్, హేమంత్, దాశరథి తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం

విశాలాంధ్ర-డెంకాడ: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు నెల్లిమర్ల నియోజకవర్గం నెల్లిమర్ల హెడ్ క్వార్టర్ లో గురువారం మధ్యాహ్నం గంటలకు నియోజకవర్గంలోని మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, వార్డు, బూత్ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఏపీ మార్కెట్ చైర్మన్ కరోత్ బంగారు రాజు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు తెలుగుదేశం పార్టీలో కార్యకర్త స్థాయి నాయకులు కు ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం అబ్జర్వర్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు విశాఖ నార్త్ అబ్జర్వర్ సువ్వాడ రవి శేఖర్ డెంకాడ మండలం మాజీ జెడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ పూసపాటిరేగ మండలం మాజీ జెడ్పీటీసీ ఆకిరి ప్రసాద్ రావు పూసపాటిరేగ మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు డెంకాడ మండల పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు నెల్లిమర్ల మండల పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు అధికార ప్రతినిధి గేదల రాజారావు , స్పోక్స్ పర్సన్ లెంక అప్పలనాయుడు తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బ్రాహ్మణ యువతి యువకులకు డిసెంబర్ 13న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-రాజాం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్రాహ్మణ యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో డిసెంబర్ 13న గుంటూరులో మెగా జాబ్ మేళా జరుగునని విజయనగరం జిల్లా చీపురుపల్లి,రాజాం బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు టి.శ్రీరామ్మూర్తి, కె.తిరుమల శర్మ, కాగుపాటి మధు, కెవిఎస్జె శర్మ, రంప వెంకటేశ్వర్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం జాబ్ మేళా పోస్టర్ రిలీజ్ చేశారు. టెన్త్, ఐటిఐ, డిగ్రీ,డిప్లమా, బిటెక్, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, కొత్తవారు, (అనుభవం ఉన్నవారు) అర్హులు. ఈ మేళా కు సుమారు 50 కంపెనీలకు పైగా హాజరవుతాయి. 1000 పైగా ఉద్యోగ అవకాశాలు. స్థలం: హిందూ ఫార్మ కాలేజ్, అమరావతి రోడ్డు, గుంటూరు. రిజిస్ట్రేషన్లు నవంబర్ 23 వరకు గడువు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ. 988529666, కె.రవి.6309966445, రాజశేఖర్. 9491526678. ఈ అవకాశాన్ని బ్రాహ్మణ యువకులు సద్వినియోగం చేసుకోవాలి అని బ్రాహ్మణ సంఘం సభ్యులు తెలిపారు.

దక్షిణామూర్తి దేవాలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన మూడు కోవెలలో ఉన్న మేధా దక్షిణామూర్తికి కార్తీక గురువారం సందర్భంగా విశేష అభిషేకాలు నిర్వహించి ,అలంకరణ, పూజలు చేశారు. ముందుగా ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ మూర్తి శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున పంచామృత ఏకావర అభిషేకాలు నిర్వహించారు. స్వామికి అత్యంత ఇష్టమైన కొమ్ము చనగల దండతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహమూర్తి శర్మ మాట్లాడుతూ జిల్లాలో మొదటిగా మేధా దక్షిణామూర్తి దేవాలయాన్ని మూడు కోవెలలో నిర్మించడం జరిగిందన్నారు. దక్షిణామూర్తికి ప్రతి గురువారం విశేష అభిషేకాలు , శనగలదండతో అలంకరణ, పూజలు చేస్తున్నామన్నారు. మేధా దక్షిణామూర్తికి పూజలు చేయడం వల్ల ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఉంటారని నమ్మకమన్నారు. ప్రస్తుతం విజయనగరం జిల్లా తో పాటు మన్యం జిల్లా భక్తులు కూడా దేవాలయానికి విచ్చేసి స్వామిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు

కన్నుల పండువగా తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారం!

చీపురుపల్లిలో టీడీపీ కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించి పార్టీ పటిష్టతకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : తెలుగుదేశం పార్టీ (టీడీపీ)ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, చీపురుపల్లి నియోజకవర్గంలోని మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈరోజు చీపురుపల్లి టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు,చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు మరియు యువనాయకులు,రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు పాల్గొని మండల,క్లస్టర్ ,యూనిట్ ,బూత్ స్థాయి కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలన చేసి.. పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారకరామారావు

విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కొత్తగా ఎన్నికైన మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, యూనిట్, గ్రామ, మరియు బూత్ కమిటీల సభ్యులు తమతమ బాధ్యతలను స్వీకరించారు. పార్టీ సిద్ధాంతాలకు, ప్రజలకు విశ్వసనీయంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంలో ఈ కమిటీలే ముఖ్య పాత్ర పోషించాలని ఉద్ఘాటించారు. "ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని,మన ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి చేరవేయాలఅని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలోనూ, ప్రతి పోలింగ్ బూత్‌లోనూ పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు యువనేత రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ..స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం పోరాడాలని, ప్రజలకు అండగా నిలవాలని నూతన కమిటీలకు సూచించారు. కూటమి ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి వైకాపా చేసే దుష్ప్రచారాలను గ్రామ స్థాయిలో మరియు సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నూతన కమిటీల ఏర్పాటుతో చీపురుపల్లిలో తెలుగుదేశం పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ..

బాంబ్ పేలుళ్లలో అసువులు బాసిన పౌరులకు నివాళులు అర్పించిన కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జేసీ రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి : ఈ నెల 10 వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ లోని ఎర్ర కోటవద్ద జరిగిన బాంబు పేలుళ్లకు కారకులైన ఉగ్రవాద ముష్కరులు కఠినంగా శిక్షించాలని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు కోరారు. ఎర్ర కోటవద్ద జరిగిన బాంబ్ పేలుళ్ల ఉగ్రవాద చర్యేనని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కారుణ్య సంస్థ ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు.సంస్థ ఆధ్వర్యంలో బాంబ్ పేలుళ్లలో అసువులు బాసిన పౌరులకు కొవ్వొత్తులతో నివాళులు తెలియచేస్తూ ఇలాంటి ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు వారి కుటుంబాలకు కారుణ్య సంస్థ ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నదని తెలియచేసారు.జె సి రాజు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పేకలించాలని అన్నారు. దేశ సమైక్యతను, అభివృద్ధినిచూచి ఓర్చుకోలేని పిరికి పందలు చేసే చర్యలు అని అన్నారు. దేశాన్ని విచిన్నం, సమైక్యతను దెబ్బతీసే ఉగ్రమూకలను నామరూపాలు లేకుండా తుడిచి పెట్టాలన్నారు. మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో కారుణ్య సభ్యులు జి సిహెచ్ జి శర్మ, చిన్నారావు, రామ కృష్ణ, యుగంధర్, చందు, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

తిమిడిలో ఉపాధి హామీ పనులపై గ్రామసభ

విశాలాంధ్ర- శృంగ వరపుకోట (రూరల్) : : తిమిడిలో సర్పంచ్ వబ్బిన త్రినాథమ్మ అధ్యక్షతన గురువారం ఉపాధి హామీ పనులపై గ్రామసభనిర్వహించారు. గ్రామంలో సీసీ, మెటల్, గ్రావెల్ రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి సంబంధించిన పనులకు గ్రామసభలో ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి చంద్రమోహన్, వీఆర్ఓ రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజు, ఎంపీటీసీ ధర్మారావు, జనసేన నాయకులు వబ్బిన సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

డీఈఓ మాణిక్యం నాయుడు

విశాలాంధ్ర-భోగాపురం: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా విద్యా అధికారి యు.మాణిక్యం నాయుడు అన్నారు. మండలంలోని పాఠశాలలను గురువారం అయన ఆకస్మిక తనిఖీ చేశారు. రెడ్డికంచేరు, ఏ. రావివలస, పిన్నింటిపాలెం పాఠశాలల్లో బోధన, హాజరు, శుభ్రత, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శత శాతం ఉండేలా చూడాలి అని డీఈఓ సూచించారు. ఈ తనిఖీల్లో విద్యాశాఖ అధికారులు, రమణమూర్తి, బాలిపల్లి చంద్రమౌళి పాల్గొన్నారు.

విజయనగరం టీడీపీ కొత్త కమిటీల ఘనంగా ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-విజయనగరం, ఫోర్ట్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు విజయనగరం నియోజకవర్గానికి సంబంధించిన మండల, పట్టణ, గ్రామ, వార్డు కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌ల నూతన ప్రతినిధుల ప్రమాణస్వీకార కార్యక్రమం గురువారం విజయనగరం టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమం ప్రారంభంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేయగా, అనంతరం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మా తెలుగుతల్లి గీతాన్ని ఆలపించారు.తరువాత వివిధ స్థాయిల్లో కొత్తగా నియమితులైన ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలకు హ్యాండ్‌బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేశారు. చివరగా పార్టీ ఐక్యతకు ప్రతీకగా కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంటా రవి, గంటా పోలినాయుడు, ప్రధాన కార్యదర్శులు కోదండరాం, అప్పలనాయుడు, నాయి బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ గంద్రేటి సత్యనారాయణ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

తప్పుడు ఫిర్యాదుల ముసుగులో అభివృద్ధికి అడ్డుకట్ట!

ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు

విశాలాంధ్ర-వేపాడ : మండల పరిషత్ నిధులతో ప్రజా అవసరాల నిమిత్తం త్రాగునీటి బోరుబావులు తీయించగా, వాటిపై తప్పుడు ఫిర్యాదులు చేయిస్తూ అభివృద్ధికి ఆటంకం కలిగించడం సిగ్గుచేటు చర్య అని మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు (సతీష్)మండిపడ్డారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నామినేటెడ్ పదవిలో బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి సామాజిక సేవ ముసుగులో తిరుగుతున్న వ్యక్తిచే పిజిఆర్ఎస్‌లో తప్పుడు ఫిర్యాదులు చేయించడం అభివృద్ధిని అడ్డుకునే నీచ చర్యగా అభివర్ణించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తీయించిన బోరుబావులు గ్రామాల వ్యవసాయ రైతులకు, పశువులకు, కూలీలకు మేలు చేస్తున్నాయని గుర్తు చేశారు. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు పనులను పరిశీలించి పక్కాగా జరిగాయని నివేదించినా, ఆ నివేదికలను పక్కన పెట్టి బిల్లులు నిలిపివేయడం మండల అభివృద్ధి అధికారుల తప్పుడు ధోరణి అని,విమర్శించారు. ఫిర్యాదుదారుతో కుమ్మక్కై అభివృద్ధి బిల్లులు ఆపడం రాజకీయ కక్షపూరిత చర్యగా పరిగణించబడుతుందని, హెచ్చరించారు.ఇకనైనా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని దొగ్గ సత్యవంతుడు స్పష్టం చేశారు. ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ సమయంలో ఆ ఫిర్యాదుపై వెంటనే స్పందించి బోర్లు పక్కాగా ఉన్నాయని నిర్ధారించి బిల్లులు చెల్లించాలని ఆదేశించినా,మళ్లీ ఫిర్యాదు చేయడం ఆ వ్యక్తి దురుద్దేశాన్ని స్పష్టంగా చూపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, సోంపురం ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ, గుడిపాల సర్పంచ్ బాజంకి రామనాయుడు, నాయకులు అలబోని పైడిబాబు,భాజంకి శ్రీనివాసరావు, నిరుజోగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు